మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పోలీసు వాహనాలకు సర్వీసింగ్ యాప్ ఏర్పాటుకు పూజ : ఎస్పీ యోగేష్ గౌతమ్



భూమిపూజ చేస్తున్న ఎస్పి

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 05 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం జిల్లాపోలీస్ వాహనాలకు సర్వీసింగ్ చేయడానికి వాహనాల సర్వీసింగ్ ర్యాంప్ ఏర్పాటుకు జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్,అదనపు ఎస్పీ నాగేంద్రుడు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు వాహనాలు రిపేర్లు ఉండరాదని వెంటనే వాటిని మరమ్మతులు చేయించి కండిషన్‌లో ఉంచుకోవాలని, వాహనాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిరోజు క్లీనింగ్ చేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసులు రెస్ట్ సమయంలో క్రీడలు ఆడాలని వారి కొరకు వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలీసులు ఒత్తిడిని తట్టుకోవడానికి క్రీడలు ఆడాలని ప్రతి ఒక్కరు ఫిట్‌గా ఉండాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే పక్కాగా విధులు నిర్వహించడానికి అవకాశం ఉంటుందని, ప్రతిరోజు స్పెషల్ పోలీసులకు పిటి నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఎస్ఐలు శివశంకర్, లలిత, ఆర్ముడు రిజర్వు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎస్పి

## ఆమనగల్లులో ఎక్సైజ్ శాఖ కార్యాలయ నిర్మాణానికి కృషి చేస్తా...

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, జనవరి 05 ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయం నిర్మాణానికి కృషి చేసానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్, సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ కార్యాలయం నిర్మించేందుకు సర్వే నెంబరు 429లో 9 గుంటల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యేకు సీఐ వివరించారు. కార్యాలయ నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీనిపై అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎక్సైజ్ సీఐ, సిబ్బంది

## ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా:మక్తల్ ఎమ్మెల్యే

**ప్రజాపాలన సభకు హాజరైన పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్**

**అమరచింత, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అమలు చేయడానికి మీ సేవకుడిగా పనిచేస్తానని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడంపల్లి, ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని జాతర మైదానంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు రాష్ట్రముఖ్యమంత్రి అమలు చేశారని ఆయన అన్నారు. మిగిలిన నాలుగు సంక్షేమ పథకాలను వంద రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అలాగే మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వ ప్రజా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉపాధ్యాయులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయ్ భాస్కర్‌రెడ్డి,వీరితో పాటు కాంగ్రెస్‌నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ జనవరి 5, ప్రభాతవార్త:** ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి 25వ వార్డులోని కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ అధ్యక్షతన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఎలక్షన్ల ముందర హామీ ఇవ్వ డం జరిగింది. ఆ ప్రకారంగానే తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినది ఆ భాగంగానే ప్రజాపాలన అభయహస్తం పేరుతో గ్యారంటీల దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా దరఖాస్తులు మిగిలిపోయిన ప్రజలు దరఖాస్తులు చేసుకోకుంటే వెంటనే చేసుకోకండి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల దగ్గరికి ఏనాడు రాలేదు ప్రజల సమస్యలు పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల సమస్యలను తీర్చుకుంటూ ముందు కెళ్తుంది. మీ ఊరిలో మీ వార్డులో ఏ సమస్య ఉన్న నేరుగా నన్ను కలవండి వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తాను ఎలక్షన్ల ముందర ఇచ్చిన హామీలను 100 రోజుల్లో నెరవేరుస్తామని కౌన్సిలర్ బి.వెం కటేశ్వర్లు బ్రహ్మచారి విభూతి నారాయణ చీర్ల సత్యం జయసుధ మధు గౌడ్, సుమిత్ర, యాదగిరి, కోఆప్షన్ నెంబర్ కైరున్ బేగం, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణఅధ్యక్షులు చీర్ల చందర్, ఓబిసి అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడండి..

**అధికారులకు ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి సూచన**

**దేవరకద్ర,జనవరి 05 ప్రభాతవార్త:** దేవరకద్రలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే జి.మదుసూధన్ రెడ్డి అదికారులకు సూచించారు.దేవరకద్రలో రైల్వేగేటు మూసివేయడం,ఫ్లైఓవర్ వంతెన ప్రారంభం కావడంతో గత కొన్ని నెలలుగా ఆర్టీసి బస్సులు బస్టాండులోకి రాక ప్రయాణాకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కోసం శుక్రవారం దేవరకద్రకు వచ్చి సమస్యను స్వయంగా వీరప్పయ్య దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ పరిసరాలలో తిరిగి చూశారు.



**అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..** దేవరకద్రలో ప్రయాణికుల సమస్య పరిష్కారానికి ఆర్టీసి,ఆర్అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి వారితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు.ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే ఆయా శాఖ అదికారులకు ఆదేశించారు.ఈ విషయంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.బస్టాండులోకి బస్సులు ఎట్టిపరిస్థితులలో వచ్చేలా వెంటనే తగు చర్యలు తీసుకొవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండలం అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి,నాయకులు ఆదిహన్మంత్‌రెడ్డి,అంజన్‌కుమార్‌రెడ్డి,లక్ష్మీకాంత్‌రెడ్డి, రఘువీరవర్మ, ఫారూఖ్‌అలి,రాము,జవహార్,చంధూగౌడ్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభయహస్తం దరఖాస్తులు తప్పులు లేకుండా డాటా ఎంట్రీలు నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,జనవరి 05 ప్రభాతవార్త :** జిల్లాలో స్వీకరించిన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ (డిజిటలైజేషన్) చేయాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అదికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ హాలులో ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ విధి విధానాలపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మాస్టర్ ట్రైనర్లచే ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్ట ర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ గ్రామ, మున్సిపాలిటీలలో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తులను తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ప్రజాపాలన - మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, పాల్గొన్న అదనపు కలెక్టర్లు

# కొవిడ్ బెల్స్..!

- చాపకింద నీరులా వ్యాపిస్తున్న వైరస్
- జిల్లాలో 7యాక్టివ్ కేసులు
- గురువారానికి 497శాంపిళ్ల సేకరణ
- ఒకటి నుంచి ఏడు చేరిన సంఖ్య
- అప్రమత్తంగా ఉంటాలంటున్న అధికారులు



**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి 5, ప్రభాతవార్త :** కొవిడ్ భూతం మళ్లీ కోరలు చాస్తున్నది. కేరళలో వెలుగుచూసిన కొవిడ్ జేఎన్-1 వేరియంట్ కేసులు హైదరాబాద్‌లోనూ నమోదు కావడంతో రాష్ట్రం వైద్యశాఖను అప్రమత్తం చేసిన సంగతి తెలిసిందే. మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలో సేకరించిన శాంపిల్స్ ఆధారం గా ఇప్పటికి ఏడు పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్యులు చెబుతు న్నారు.ఈక్రమంలో కొవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలని,అందుకు త గిన చర్యలు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆర్టీపీసీ ఆర్, ర్యాపిడ్ టెస్టుల సంఖ్యను కూడా పెంచనున్నట్లు వెల్లడించారు.

**ఒకటి నుంచి 7కు..** కొవిడ్ వైరస్ జనజీవనాన్ని స్తంభింపజేయడం తో ఆ పదం వింటేనే జనాలు బెంబేలెత్తిపోతున్నారు. కొత్త వేరియం ట్ ప్రభావంతో ప్రాణాలకు ముప్పు పొంచి ఉండడంతో భయాందో ళన చెందుతున్నారు. అయితే కేసులు నమోదు కాకుండా వ్యాప్తిని అరికట్టాలంటే కేవలం పరీక్షలు పెంచడమే ఏకైక మార్గమని అధికా రులు భావిస్తున్నారు. దీంతోపాటు శబరిమళ వెళ్లి వచ్చిన భక్తుల వివరాలు సేకరిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ప్రధాన దవాఖానలో ఇప్పటికీ 497 శాంపిళ్లు సేకరించి పరీక్షలు నిర్వహించ గా 7పాజిటివ్ వచ్చినట్లు దవాఖాన సూపరింటిండెంట్ డా.జీవన్ తెలిపారు. ఈమేరకు జిల్లాలో టెస్టుల సంఖ్య పెంచుతామని ఆయ న తెలిపారు. ఎలాంటి విపత్తు ఏర్పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో ఈమేరకు వైద్యులు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**అప్రమత్తత అవసరం..** కొవిడ్ వ్యాప్తి తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బయటికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి మాస్కు ధరించాలని చెబుతున్నారు. అయితే వాతావరణం దృష్ట్యా మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో దవాఖానకు కిటకిటలాడుతున్నారు. శ్వాససంబంధమైన వాధ్యులతోపాటు సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్నది. ఈక్రమంలో ఏది



కొవిడ్ వైరస్, ఏదీ కాదు అని తేల్చుకోలేకపోతున్నారు. అయితే రెండు,మూడు రోజులకు మించి దగ్గు, శ్వాస సంబంధమైన ఇబ్బంది కలిగితే తప్పనిసరి టెస్టులు చేయించుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం జేఎన్-1 కొవిడ్ వేరియంట్ వ్యాపిస్తున్న నేపథ్యంలో దగ్గుజలుబు ఉన్న వారు ఇంటికే పరిమితం కావాలని సూచిస్తున్నారు. కొత్తవైరస్ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలంటున్నారు.

**ప్రమాదం లేదు..జాగ్రత్తలు అవసరం..**

మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో ఇప్పటికీ మొత్తం 497 శాపిళ్లు సేకరించి పరీక్షలకు పంపించగా ఏడు పాజిటివ్‌గా నిర్ధరణ అయ్యాయి. గురువారం మరో 141 శాంపిల్స్ పంపించాం, వాటి ఫలితాలు రావాల్సి ఉన్నది. వృద్ధులు, చిన్నపిల్లలు జాత్రలు తీసు కోవాలి. వైరస్ వల్ల ప్రాణాపాయం తక్కువే. జాగ్రత్తలు తీసుకోవా లి.అప్రమత్తతతో వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చు. వైరస్‌ను ఎదు ర్కొ నేందుకు అన్ని రకాల సిద్ధంగా ఉన్నాం. కొవిడ్ ర్యాపిడ్ టెస్టులు, ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహిస్తున్నాం. మాస్కు ధరించాలి.



*డా.జీవన్, మహబూబ్‌నగర్ జనరల్ ప్రధాన దవాఖాన, సూపరింటెండెంట్, మహబూబ్‌నగర్*

## డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను పకడ్బందీగా చేయాలి...

**డేటా ఎంట్రీ ఆపరేటర్లకు దిశానిర్దేశం..**
**పొరపాట్లు జరిగితే డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్ మాత్రమే పూర్తి బాధ్యత...**
**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్...**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 5,ప్రభాతవార్త :** ప్రజల నుండి స్వీకరించిన అభయహస్తం దరఖాస్తు ఫారాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీల అమలుకు గాను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుంది.ఈ అభయహస్తం దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్‌లో డిజిటలైజేషన్ చేసేందుకు వనపర్తి జిల్లాలో దాదాపు 500 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి శుక్రవారం ఉదయం ఐడి.ఓ.సి ప్రజావాణి హాల్లో మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు స్పష్టమైన అవగాహన,దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్‌లో ఏ విధంగా నమోదు చేయాలి,నమోదు చేసేటప్పుడు ఎటువంటి సాంకేతిక సమస్యలు వస్తాయి అనే విషయాలు ఒకటికి రెండుసార్లు మాస్టర్ ట్రైనర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.అణువంత అనుమానం ఉన్న నివృత్తి చేసుకోవాలని తప్ప ఎట్టి పరిస్థితిలో తప్పులు చేయవద్దని తెలియజేశారు. ముఖ్యంగా డేటా ఎంట్రీ అనేది చాలా ఖచ్చితత్వంతో ఉండాలని,దరఖాస్తు దారుడు ఏది నమోదు చేసి ఉంటే అదే వివరాలు నమోదు చేయాలి తప్ప స్వంత ఆలోచనలతో నింపవద్దని ఆదేశించారు.ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్ కు ఒక ప్రత్యేకమైన యూజర్ ఐడి ఇవ్వడం జరుగుతుందనీ అట్టి యూజర్ ఐ డి నుండి మాత్రమే డాటా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఆధార్ నమోదు మాత్రం ఒక వేళ దరఖాస్తుదారులు తప్పుగా నమోదు చేసి ఉంటే దరఖాస్తు ఫారం తో జతపరచిన జిరాక్స్ ప్రతిని పరిశీలించి సరైన ఆధార్ నెంబర్ నమోదు చేయాలని సూచించారు.దరఖాస్తులో ఏదైతే సంక్షేమ పథకాలు కావాలి అని టిక్ చేశారో అవి మాత్రమే నమోదు చేయాలని ఎట్టిపరిస్థితుల్లో వ్యత్యాసం రావడానికి వీలు లేదన్నారు. దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత వచ్చే యూనిక్ నెంబరు ను దరఖాస్తు పై రాసి తన పేరు.మొబైల్ నెంబర్ సైతం నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.ఏదైనా పొరపాట్లు జరిగితే డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్ మాత్రమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.డిజిటలైజేషన్ ప్రక్రియను శుక్రవారం మధ్యాహ్నం నుండి ప్రారంభం అవుతుందని,జనవరి 13 లోగా ఇచ్చిన దరఖాస్తులు మొత్తం ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.గ్రామపంచాయతీ లేదా మున్సిపా లిటీ నుండి ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారో అన్ని దరఖాస్తు లు జాగ్రత్తగా డేటా ఎంట్రీ పూర్తి చేసిన అనంతరం తిరిగి అప్ప గించాల్సి ఉంటుందన్నారు.మాస్టర్ ట్రైనర్ శంకర్ ఫారాలను ఏ విధంగా డిజిటలైజేషన్ చేయాలో ఎల్.ఈడి.ప్రొజెక్టర్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అ దనపు కలెక్టర్ లోకల బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు,జిల్లా అధికారులు,మాస్టర్ ట్రైనర్ లు శంకర్,విజయ్ కుమార్,డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

## ఐదుగురిని బలిగొన్న అతివేగం..!

- బాలానగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- ఆటో, బైక్‌ను ఢీకొన్ని డీసీఎం
- ఐదుగురు దుర్మరణం
- మరొకరి పరిస్థితి విషమం
- క్షతగాత్రులను మహబూబ్‌నగర్ దవాఖానకు తరలింపు
- డీసీఎంకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు



రోడ్డుపై చెల్లాచెదురుగా మృతదేహాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 5, ప్రభాతవార్త / బాలానగర్:** డీసీఎం ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృత్యువాతపడ్డ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..శుక్రవారం సంత కావడంతో బాలానగర్ చుట్టు పక్కల గ్రామాల వారు వందలాదిగా మండల కేంద్రానికి తరలివస్తుంటారు. బాలానగర్ నుంచి 7మంది జడ్చర్లకు వస్తుండగా, బాలానగర్ మండలం కేంద్రంలో సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో అతివేగంగా వచ్చి చౌరాస్తాలో డీసీఎం (ఏపీ 03టీఏ5898)అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టి వెంటనే ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో బీబీనగర్ పంచాయతీ సేవియా తండాకు చెందిన నరేశ్ కూతురు జున్ను (3), బాలానగర్ మండలం మోతీఘణపూర్‌కు చెందిన రాజు కూతురు పింకి(8), రాజు భార్య సునీత(32), రాజాపూర్ మండలం బీబీనగర్ తండాకు చెందిన దీప్లా భార్య పన్నీ(50), బాలానగర్ మండల కేంద్రానికి చెందిన నర్సింహులు కుమారుడు జశ్వంత్(10) మృతిచెందారు. మధ్యప్రదేశ్‌కు చెందిన భద్రసింగ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించగా,బాలానగర్ మండలం బీబీనగర్‌కు చెందిన మౌనిక మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.ప్రమాద ఘటనలో ఏడుగురు మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు రాగా ఇద్దరు దవాఖానలో చికిత్స - మిగతా4లో..

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దపీట..!

**జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి.. కేతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన**

**బాలానగర్,జనవరి 05 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో గ్రామస్తుల సమస్యలను ఎమ్మెల్యే ఓపికగా విన్నారు. గ్రామంలో ఉన్న చెరువు గతంలో సగం వరకే మరమ్మతు పనులు చేశారని, చెరువు పూడిక తీయించి నీటి సామర్థ్యం పెంచాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా తాను ప్రత్యేక చొరవ తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఉన్న పాల కేంద్రంలో డబ్బులు ప్రతినెల సక్రమంగా పడడం లేదని పలువురు పాల రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆరా తీశారు. గాలిగూడ గ్రామం నుంచి కేతిరెడ్డిపల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డు సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కార్యకర్తలు, పార్టీ నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్‌నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఆది రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి (కేఎస్ఆర్), పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ వెంకట్‌నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, హరిసింగ్, తిరుమలగిరి, ఎంపిటిసి వెంకట్‌రామ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ భుజ్యానాయక్, మోతిఘనపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, సర్పంచ్ రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాఘవేందర్‌యాదవ్, బద్రునాయక్, రాఘవేందర్‌గౌడ్, హన్మునాయక్, తిరుమలయ్య, జాలుగడ్డ తాండ రవినాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, వెంకట్‌రెడ్డి,ఊటకుంట తండా రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

## ప్రజా పాలనతో ప్రజల అభ్యున్నతి...

**-ఆరు గ్యారెంటీలతో ప్రజల జీవన శైలిలో మార్పు...**

**-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**వంగూరు, జనవరి 05 ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలతో ప్రజల జీవన శైలిలో మార్పులు తీసుకొచ్చి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వంగూరు మండలం లోని తిరుమలగిరి గ్రామంలో నిర్వహించిన అభయహస్తం 6 గ్యారెంటీల ధరఖాస్తుల కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ హజరై లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి నిరంతరం పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అట్ట డుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేక పథకాలను ప్రవే శ పెట్టి పేదలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీలకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అమలు పరిచేందుకు కసరత్తు నడుస్తోందన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మకూడదని, కాంగ్రెస్‌ప్రభుత్వం అనాటి నుంచి నేటివరకు పేదలకు అండగా నిలిచిందని, ఇందిరమ్మ రాజ్యంలో కూడు,గూడులేని ప్రజలకు అండగా నిలిచి నిలువడానికి నీడ కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి,సర్పంచ్‌లు మల్లయ్యయాదవ్,అల్వాలరెడ్డి,ఎంపీడీఓ విజయ్‌భాస్కర్,నాయకులు పాండురంగారెడ్డి, హరీష్ రెడ్డి, నారాయణరెడ్డి, సందీప్, శివశంకర్, చంద్రశేఖర్, వెంకటయ్య, విష్ణు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ



**దేవరకద్ర,జనవరి5 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాప రమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్ర నామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు.పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళహారతి ,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షు రాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డిసేవా సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పునుంతల,జనవరి 05 ప్రభాతవార్త:** ఉప్పునుంతల మండల రెడ్డిసేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెడ్డి భవన్‌లో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కసిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉప్పునుంతల మండలంలో రెడ్డి సోదరులు ఐక్యతను చాటి మండల స్థాయిలో రెడ్డి భవనాన్ని నిర్మించుకోవడం ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. అదే విధంగా రెడ్డి సోదరులు ముందుకు సాగుతూ సామాజిక వర్గంలోని పేదలకు,పేద విద్యార్థులకు చేయూతను అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల రెడ్డిసేవా సమితి అధ్యక్షులు కట్ట చిన్న జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త అచ్యుతారెడ్డి, స్థానిక సర్పంచ్ కట్ట సరితానంతరెడ్డి, కాల్వ పుష్ప గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, వెల్టూరు ఎంపిటిసిరెడ్డి రంగారెడ్డి,కొరటికల్ ఎంపిటిసి గోపిరెడ్డి అనురాధ రఘుపతిరెడ్డి, అచ్చంపేట పాల శీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మద్దు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి, తిప్పర్తిజగన్మోహన్‌రెడ్డి,గోపిరెడ్డి,రఘుపతిరెడ్డి, జైపాల రెడ్డి, తిప్పర్తి నరెందర్‌రెడ్డి, సూరం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



ఆత్మకూరు అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత,జనవరి 5, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆత్మకూరు మున్సిపల్ ఛైర్ పర్సన్, గాయత్రీ రవికుమార్ యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే,చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు.అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామి భక్తులు మాజీ ఎమ్మెల్యే,చిట్టెం రామ్మోహన్ రెడ్డినీ శాలువాపురం ఘనంగా సన్మానించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు మాజీ ఎమ్మెల్యే,చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి కృప వల్ల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఆత్మకూరు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ కోటే శ్వర్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్‌యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి,కౌన్సిలర్‌చెన్నయ్య వీరితోపాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఆర్‌టిసీ బస్సులను పునరుద్ధరించండి



**కొత్తకోట,జనవరి5,ప్రభాతవార్త:** కొత్తకోట మండలం అప్పరాల, రామ కృష్ణాపురం,పామాపురం గ్రామాల మీదుగా ఎప్పటిలాగా ఆర్‌టిసీ బస్సు ను నడపాలని కోరుతూ శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన మేరకు చర్లపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి,రామకృష్ణాపురం సర్పంచ్ శివరాములు,అప్పరాల మాజీ సర్పంచ్ మాసన్న కలసి వనపర్తి డిఫో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు వివరిస్తూ గత సంవత్సరం నుంచి ఆర్టిసి బస్సు గ్రామానికి లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారనిఅన్నారు.మా గ్రామానికి ఆర్టిసి బస్సులు2రావాలని సంక్రాంతి పండుగ పరమేశ్వరుని జాతర సందర్భంగా ప్రజలు చాలా ఇబ్బందులకుగురవుతారనిడిపోమేనేజర్‌కోరారు.ఈ విషయాన్నిఎమ్మెల్యే దృష్టిలో ఉంచిత్వరలోనే బస్సులను పంపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అభయహస్తంకు దరఖాస్తు చేసుకున్న ఉద్యమకారులు

**కొత్తకోట,జనవరి 5,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో సంవత్సరాలు ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లి పోలీస్ కేసులకు గురై మనోవేదనకు గురై గతప్రభుత్వంలో ఎటువంటి ఆదరణకు నోచుకోని అసలైన ఉద్యమకారులు ప్రస్తుత కొత్త తెలంగాణ ప్రభుత్వంలోనైనా గుర్తించమని కోరుతూ ప్రజా పరిపాలన అధికారికి తగిన జీరాక్స్ పత్రాలతో దరఖాస్తులను చేసుకున్నారు.కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేసిన అసలైన ఉద్యమకారులను గుర్తించలేదు పట్టించుకోలేదు కానీ ఉద్యమ ద్రోహులకు పదవులు ఇచ్చి ఉద్యమ కారులను చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా నిస్వార్థంగా తమ జీవితాలను పణంగా పెట్టిన తెలంగాణ కోసం పోరాటం చేసిన వారిని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులుగా గుర్తించాలని కోరారు.దరఖాస్తు చేసుకున్న వారిలో గండు రవీందర్ గౌడ్, గుంత శివ,తూము అమరేందర్ రెడ్డి,స్టార్‌బాలస్వామి,రాజారామ్ యాదవ్,దుర్గాప్రసాద్ యాదవ్,సుక్క భాస్కర్‌లు ఉన్నారు.



ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటున్న ఉద్యమకారులు

# ప్రభుత్వ బడుల పటిష్టత కోసం కృషి

**● ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పాటుపడతా ● తపస్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



తపస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 5 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తానని ముఖ్యమంత్రికి విన్నవిస్తానని వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. తదనంతరం జరిగిన 2024 క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ నావంతు సహ కారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నరసింహ 317 జిఓ గురించి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు రవిందర్, నరసింహ, రాకేష్, రామ్మోహన్, జిల్లానాయకులు నాగార్జున,వెంకట్‌రాములు,నర్సింహులు, నర్సిరెడ్డి, సురేష్, నరేష్, శ్రీశైలం, రామాంజనేయులు,లక్ష్మి నారాయణ, డి.వెంకట్‌రాములు,శిరీష, రమా, మహేశ్వరి, శ్వేత పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు,భక్తులు

**దేవరకద్ర,జనవరి 05 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం అయ్యప్ప నామస్మరణ మారుమోగింది. దేవరకద్రలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో అయ్యప్పస్వాములతో పాటు భక్తులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. స్థానిక కరిశెల లక్ష్మమ్మ అధ్వరంలో ఈ అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఆమె కుమారుడు కరిశెల శివకుమార్ ఏర్పాటు చేశారు. సాంప్రదాయరీతిలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు. గురు స్వాములు లాల్‌కోట కెంగూరి అంజన్నయాదవ్, గోవర్ధన్‌చారి, అయ్యప్ప, వడ్ల వెంకటేశ్,రాజేందర్‌రెడ్డి,సిద్దులు,పికే.అంజిల అధ్వర్యంలో ఈ పూజ నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమానికిఅయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పట్టణప్రజలు కూడ అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పలు పూజలు నిర్వహించారు. స్వామివారి ధర్మశాస్త్రను శోభాయమానంగా అలంకరించి పడిమెట్లను అలంకరించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**అయ్యప్పస్వామికి అభిషేకాలు:** దేవరకద్రలో జరిగిన అయ్యప్పస్వామి పడిపూజ సందర్భంగా స్వామి వారికి తేనె,పంచామృతాభిషేకం, నెయ్యి, పాలు,టెంకాయనీళ్ళు,పెరుగు,చక్కెరలతో అయ్యప్పస్వామికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో స్వామివారిని కొలిచారు. ప్రముఖ లాల్‌కోట ఆంజనేయస్వామి భజనమండలి బృందం పాడిన భక్తిపాటల మధ్య ఈ పవిత్ర తతంగాన్ని నిర్వహించారు. పూజ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహాన్ని రకరకాల పూలతో సర్వాంగ సుంధరంగా అలంరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు పలు పూజలు నిర్వహించి తన్మయం చెందారు. పూజ అనంతరం అయ్యప్పస్వాములకు భిక్ష(అన్నదానం)కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపట్టణానికి అయ్యప్పస్వాములు అధికసంఖ్యలో పాల్గొ న్నారు. అయ్యప్పస్వాములు భక్తిగీతాలుఅలపిస్తూ భక్తిపారవశ్యంతో పుల కించిపోయారు. దీంతో దేవరకద్రలోఒక్కసారిగా పవిత్రవాతావరణంనెల కొంది. ఈ కార్యక్రమంలో దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌మాజీ ఛైర్మెన్ బలిజ రాముతో పాటు పట్టణానికి చెందిన అయ్యప్పస్వాములతో పాటు వివిద గ్రామాలకు చెందిన స్వాములు,భక్తులు,అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలలో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి

**అనుమానాలను నివృత్తి చేసి ప్రజలందరికీ పథకాలు అందే విధంగా కృషి చేయాలి : మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్**



ప్రజా పాలనలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్,జనవరి 5,ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వనపర్తి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో జరుగుతున్న ప్రజాపాలన కేంద్రాలను వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కౌన్సిలర్లతో కలసి సందర్శించారు.అందులో భాగంగా 30వ, 13వ వార్డులో ఐజయ కాలనీలో రాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి సెంటర్లో లబ్దిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో గత ఎన్నికలలో హామీ ఇచ్చి ప్రజాపాలన పేరు మీద దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని.ఈ ప్రజా పాలన దరఖాస్తులలో లబ్దిదారులకు ప్రజలకు పలు అనుమానాలు రేకేత్తుతున్నాయని తెలియజేశారు.ఎన్నికలలో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మరొకసారి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే విధంగా ఈ దరఖాస్తు స్వీకరణ ఉందని దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నా రు.ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలు ప్రతి లబ్దిదారునికి వర్తిస్తాయా లేదా అనే అనుమానాలు ప్రజల్లో రికెట్టుతున్నాయని.ఒక లబ్దిదారునికి ఒకటే పథకం వర్తిస్తుందా లేదా ఆరు గ్యారెంటీలు ఆరు పథకాలు వర్తిస్తయ అనే అనుమానంలో ప్రజలు తికమక పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.ఇదే కాకుండా ఎంపిక ప్రక్రియలో ప్రధాన భూమికి అయిన రేషన్ కార్డు జారీ చేయకుండా దరఖాస్తులు స్వీకరించడం ఇది కాలయాపన చేయడమే అవుతుందన్నారు.మొదటగా లబ్దిదారులు అందరికీ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా 6 గ్యారంటీలు ప్రతి లబ్దిదారునికి చేకూర్చే విధంగా నిబంధనలను రూపొందించాలని ఒక లబ్దిదారునికి ఒకే పథకం అందిస్తామని చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాన ప్రజలను మరొక్కసారి మోసం చేసినట్టే అవుతుందని అన్నారు.ఇలా చేస్తే కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తిరుగుబాటు తప్పదని అన్నారు.కావున ప్రభుత్వం ఈ అనుమానాలను నివృత్తి చేసి ప్రజలందరికీ పథకాలు అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రయంలో మున్సిపల్ కౌన్సిలర్ మహేష్ వార్డ్ ఆఫీసర్ కృష్ణవేణి ఆర్పీ రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి

**-దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్)**



పీఆర్‌టీయు టీఎస్ నూతన కాలెండర్లనావిష్కరిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,జనవరి 5,ప్రభాతవార్త:** పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయు టీఎస్ రూపొందించిన 2024 నూతన సంవత్సరం కాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియోజక వర్గంలో పాఠశాలల్లో ఏవైన సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులను కోరారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యకు ధీటుగా విద్యనందించే దిశగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు టీఎస్ భూత్పూర్ మండల శాఖఅధ్యక్షుడు యాదయ్య,ప్రధాన కార్యదర్శి సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామరెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు రేవతి ఇతర ఉపాధ్యాయులు పద్మావతితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,మాజీ అధ్యక్షుడు మందడి వెంకట నర్సింహ్మారెడ్డితో పాటు నాయకులు గోవర్ధన్‌గౌడ్,సంజీవరెడ్డి,నర్సింహులు,కొండయ్య పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



వికలాంగుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్

**వనపర్తి టౌన్,జనవరి5,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాకు చెందిన దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించినరు.వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రారంభించడం సంతో షకరం.కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మొదటి వారంలో మీ సేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి గాను వికలాంగులకు ఇచ్చే సమయపాలన కొంత సడలించి కనీసం నిర్ణయించిన తేదీ శుక్రవారం మొత్తం ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.జిల్లాలో స్లాట్ బుకింగ్ కోసం ప్రతి నెల జిల్లా వ్యాప్తంగా కేవలం 50 మందికి మాత్రమే అవకాశం ఇవ్వడం వలన చాలామంది వికలాంగులు మీసేవ సెంటర్ వద్దకు చాలా కష్టపడి ఆటోలలో.సైకిల్.స్కూటర్ మీద ఒకరిని సహాయంగా వెంట తీసుకొని వెళ్లడం జరుగుతుంది.కొన్ని గంటల సమయం పాటు మీసేవ సెంటర్ వద్ద కూర్చుని అప్లై చేయడానికి కంప్యూటర్ వద్ద కూర్చుంటే వేలిముద్రలు రావడం లేదు.కొన్ని క్షణాలలోనే.కొన్ని నిమిషాలలోనే స్లాబ్ బుకింగ్ సైట్ పోతుంది. ఈ సైట్ కనీసం ఒకరోజు మొత్తం ఉండాలి.కొన్ని మీసేవ సెంటర్లలో కనీసం ఒక్కరికి కూడా ఒక్క వికలాంగుడికి కూడా స్లాట్ బుక్ రావడం జరుగుతుంది. కొందరు వికలాంగులు సంవత్సరాలు రెండు సంవత్సరాల కానుండి తిరిగిన కూడా సదరం స్లాట్ బుక్ కావడం లేదు.మరొక ముఖ్య విషయం ఏమంటే వికలాంగులకు వారి యొక్క వైకల్యాన్ని బట్టి టెంపరరీ సర్టిఫికెట్లు 2 సంవత్సరాలు లేదా 3 సంవత్సరాలకు కాలుపరిమితితో ఇచ్చే సదరం సర్టిఫికెట్లు సమయం అయిపోయిన తరువాత వికలాంగులు మళ్లీ సదరం సర్టిఫికెట్ కోసం రెన్యువల్ చేయడం కోసం మీ సేవ సెంటర్ల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోతున్నారు.కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మరియు వైద్య ఆరోగ్యశాఖ ఎంజీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ తేదీని ఒక రోజు మొత్తం ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయా లని వికలాంగులు జిల్లా తరపున మీకు విజ్ఞప్తి చేయుచున్నాం...ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు.విజయ్. గోపీనాథ్. మహేశ్వరి.అన్నపూర్ణ.రాజు.గోవిందమ్మ.తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్,జనవరి 5,ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపల్ 12 వ వార్డుకు ఏర్పుల జమ్మలమ్మ మృతి చెందిన విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా మానవతా దృక్పథంతో స్పందించి 5000/ రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఇట్టి సహాయాన్ని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు అధ్యక్షుడు గొడుగు రామకృష్ణ,ఉపాధ్యాక్షుడు మల్లిపెద్ది భాస్కర్,సింగిల్ విండో డైరెక్టర్ రొట్టెల అంజి,సీనియర్ నాయకులు దేశెట్టి రాములు,పెండెం కురుమూర్తి (ఆటో),మాజీఅధ్యక్షులు కొత్తగోళ్ళ శ్రీనివాసులు,మాజీమండల యూత్ అధ్యక్షులు బండి రాజు,మాల మన్యం,అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉప్పునుంతల,జనవరి 05 ప్రభాతవార్త:** ఎస్‌టియు టిఎస్ 2024 క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ళ సుదర్శన్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ళ సుదర్శన్‌తో పాటు ఆ పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, వడ్డెహనుమంతురెడ్డి, లక్ష్మారావు,విశ్రాంతి హెచ్‌ఎం విద్యాసాగర్, సత్యనారాయణ, గోవు సింగోటం, రవిశేఖర్, శ్రీనివాసులు, శ్యాంసుందం గౌడ్, వెంకట్రావు, విష్ణుమూర్తి, చంద్రశేఖర్, అజ్మతుల్లా, నాగేశ్వరరావు, పర్వతాలు, కల్పన, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5400 ధర పలికిన కింటాల్ ఆముదాలు

**దేవరకద్ర,జనవరి05 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శుక్రవారం రైతులు 86 క్వింటాళ్ళ కందులను విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాలుకు రూ.5400 ధర పలికింది. అతి తక్కువగా రూ.5385 ధర పలికింది.అలాగే రైతులు 106 కింటాళ్ల కందులను విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.8550 ధర పలికింది.అతి తక్కువగా రూ.8425 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకు సన్మానం



**దేవరకద్ర.జనవరి 05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.అలాగే మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి కూడ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, కళాశాల విధ్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల సమస్యలు పరిష్కరించాలి

**మంత్రికి విన్నవించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**




**వీపనగండ్ల జనవరి5, ప్రభాతవార్త:** మండలంలోని పలు అభివృద్ధి అంశాలపై వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కొల్లాపూరులో కలిసి ఆయనకు విన్నవించినట్లు ఆయన శుక్రవారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగోటం గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ దాంతో పాటు సాగునీటి సమస్యలు రోడ్లు రెవెన్యూ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు జూనియర్ కాలేజీ చుట్టూ ప్రహరీ గోడ తో పాటు విద్యా సమస్యలు తదితర అంశాలపై ఆయనకు విన్నవించినట్లుఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఆయనకు పాము రాజశేఖర్ బీరయ్య శాలువాతో కప్పి సన్మానించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ




**కొత్తకోట,జనవరి 5,ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో సన్ రైజర్స్ అసోసియేషన్ ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ వెనకబడిన తరగతుల వసతి గృహంలో ఉండే విద్యార్థులకు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పిజె బాబు,సభ్యులు కలిసి దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ చలి కాలంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభతను పాటించాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పలు సూచనలు విద్యార్థులకు చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ రాములు యాదవ్,జనరల్ సెక్రటరీ ఆకుల వెంకటయ్య,ట్రెజరల్ సూర చంద్రశేఖర్,సభ్యులు నరేంద్ర సాగర్,సాయిలు యాదవ్,పెంటన్న యాదవ్,శ్రీనివాసులు,వినోద్ సాగర్,శంకర్‌యాదవ్,మురళి,నరేష్‌కుమార్,తిరుపతయ్య,ఆటో రాములు, ఫోటో స్టూడియో రాజు,కిషోర్ కుమార్,సంతోష్ కుమార్,రమేష్ సాగర్, రంజిత్ రెడ్డి,శివకుమార్,సాక నరసింహ,చిన్ని శంకర్,దస్తగిరి, నాగరాజు, శీను,హాస్టల్ వార్డెన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులతో జెడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్

**శ్రీరంగపురం మండలం,జనవరి 5,ప్రభాతవార్త:** మండల కేంద్రములోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు దేవని చంద్రయ్య జ్ఞాపకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీరంగాపురం జడ్పిటిసి ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ,గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని ఆయన అన్నారు.గెలుపొందిన ప్రథమ విజేతకు 30 వేల రూపాయలు.ద్వితీయ విజేతకు 20 వేల రూపాయలు,తృతీయ బహుమతి 10 వేల రూపాయలు,ట్రోఫీలు బహుకరించనున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల క్రీడాకారులు, హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులు తోడ్పడాలి



**భూత్పూర్,జనవరి5,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తోడ్పడాలని జిల్లా అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ అన్నారు.భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్లస్టర్ సము దాయాల సమావేశాల చివరి రోజైన శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి దుంకుడు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మారుతున్న ట్రెండ్ ననుసరించి పాఠశాలల్లో నాణ్యమైన,గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాద్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో క్లస్టర్ హెడ్‌మాస్టర్లు ఆనందమ్మ (భూత్పూర్), లక్ష్మినారాయణ (తాటికొండ) .లావణ్య(వెల్కిచర్ల)లతో పాటు సీఆర్‌పీలు ఇక్రమ్, ఠాగూర్, నాగేందర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

## ● వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**ఖిల్లాఘణపురం, జనవరి 5, ప్రభాతవార్త:** వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రోడ్డు మీద తండా నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో అనేక సమస్యలు పేరుకుపోయాయని ప్రజలు ప్రజా పాలన గ్రామసభలకు వందనాలుగా హాజరవుతూ దరఖాస్తులు ఇస్తుండటమే దీనికి నిదర్శనం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రోటో కాల్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు వచ్చిందా. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా అని ప్రతిపక్ష పార్టీ నాయకులను ఎమ్మెల్యే అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి పాల్గొనకుండానే అనేక శంకుస్థాపనలు ప్రారంభోత్సవం చేశారని. ఇప్పుడున్న జడ్పీ చైర్మన్ ఎంపీపీలు, జడ్పిటిసి లను అస్సలు పట్టించుకోలేదని విమర్శించారు. వనపర్తి నియోజకవర్గంలో 1,17,000 మంది ఓటర్లు మాజీ మంత్రిని తిరస్కరించి తనకు ఓటు వేసి గెలిపించారని వారికీ సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యం అన్నారు. జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజ లకు నిస్వార్థంగా సేవలు చేస్తే మంచి పేరు వస్తుందన్నారు. అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి గొడవలు జరగమని సమస్యల గురించి చర్చించి పరిష్కార మార్గం చేద్దామని చెప్పారు ప్రజా పాలనలో వచ్చి న దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయిస్తున్నామని నిరుపేదలు ప్రతి ఒక్క రికి 6 గ్యారంటీలు వచ్చేదాకా పోరాడుతామన్నారు. ఎంపీపీ కృష్ణా నాయక్ మాట్లాడుతూ మాజీ మంత్రి పుష్ మేరకు మండలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని కరువు మండలమైన ఈ ప్రాంతంలో త్రాగునీరుకు సాగునీరుకు అనేక కష్టాలు పడ్డామని వలస జిల్లాను సాగునీటితో సస్యశ్యామలం చేయడానికి 119 కోట్లతో గణపురం బ్రాంచ్ కెనాల్ మంజూరు చేయించారని 87 కోట్లతో కర్ణతాండ లిఫ్ట్ పనులు చేసి ఈ ప్రాంతాన్ని త్రాగు నీటికి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేశారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో 100 గిరిజన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి మా తండాలలో మా పాలన చేసుకోవడానికి కృషి చేసిందని ప్రసంగిస్తుండగా ఆగ్రహించిన అధికార పార్టీ నాయకులు అడ్డుకుని గొడవకు దిగారు దీంతో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఇరువర్గాల వారు ఒకరి పైఒకరు దూషించు కోవడం మొదలుపెట్టారు. ఎమ్మెల్యే తరచుగా మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యాలు చేస్తున్నడంతదని అక్రమాలు భూకబ్జాలు చేశాడని నిందలు మోపుతుండడం పద్ధతికాదని మాజీ మంత్రిని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇరు వర్గాల వారిని నెట్టి వేశారు.



గొడవ పడుతున్న ఇరువర్గాల వారిని సందయిస్తున్న ఎస్ఐ



అంతకుముందు 2021లో అల్ల మాయపల్లికి మంజూరైన సబ్ స్టేషన్ మాజీ మంత్రి శంకుస్థాపన చేశారు. తిరిగి అదే సబ్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే ద్వారా శంకుస్థాపనకు ఏర్పాటు చేయడంతో టిఆర్ఎస్ నాయకులు విద్యుత్ శాఖ అధికారులతో గొడవపడ్డారు. గతంలో శంకుస్థాపన చేసిన శిలా ఫలకం ఎక్కడ అని, రెండు శిలాఫలకాలు ఒకే చోట ఏర్పాటు చేయాలని చెప్పి నా కూడా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎంపీపీ నిలదీశారు. అనం తరం ఎమ్మెల్యే తిరుమలాయపల్లి ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని, మధ్యాహ్నం మండల కార్యాలయంలో60 మంది కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సామ్యా నాయక్ సింగిల్ విండో చైర్మన్ మురళిధర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు శేషయ్య శాంతా క్యామ వెంకటయ్య రవీందర్ రెడ్డి గంజాయి రమేష్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో మాజీ మంత్రి అప్యాయ పలకరింపు



**వనపర్తి టౌన్, జనవరి5, ప్రభాతవార్త:** శుక్రవారం ఉదయం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఇంటికి చేరుకుంటున్న క్రమంలో స్కూల్ వెళ్తుతున్న విద్యార్థినిలు నమస్కారం చేసి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి క్షేమ సమాచారం తెలుసుకొని మధ్యాహ్న భోజనం ఎట్లా వుంది బాగా చదువు కుంటున్నారా, అని కుశల ప్రశ్నలు అడిగారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని అన్నారు. ఆప్యాయంగా పలకరించిన నిరంజన్‌రెడ్డికి విద్యార్థి నిలు కృతజ్ఞతులు తెలిపారు.

## నిజామాబాద్‌లో ప్రజా పాలన కార్యక్రమం



**పానగల్, జనవరి5, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నిజామాబాద్ గ్రామంలో తహసీల్దార్, రాంబాయ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల కోసం గ్రామస్తులు ప్రజా పాలనలో పాల్గొని ధరకాస్తు చేసుకున్నారు. సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పం తో ఉన్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఆ భాగంగానే ప్రజా పాలన అభయ హస్తం పేరుతో గ్యారెంటీల దరఖాస్తులు చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్టేట్ ఫెస్టివల్‌లో జిల్లాకు పేరు తీసుకురావాలి

### విద్యార్థినిని అభినందించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్‌ను కలిసిన కెజిబివి విద్యార్థినిలు

**గద్వాల ప్రతినిధి, జనవరి 05 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగే స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలానికి చెందిన కెజిబివి విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో స్పోర్ట్స్ ఇంఛార్జి అధికారులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్, మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం జరగబోయే స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో మంచి ప్రదర్శన ఇవ్వాలని అన్నారు. ఉండవల్లి కెజిబివి విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. యూత్ ఫెస్టివల్‌లో పాల్గొనబోయే 60 మంది విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో జోగులాంబ గద్వాల జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. సమావేశంలో జిల్లా క్రీడాధికారి ఆనంద్, కెజిబివి ఇంఛార్జి అరుణతార ఉన్నారు.

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం



**వెల్దండ, జనవరి05 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం కన్నుల పండువగా అయ్యప్పస్వాముల ఇరుమడి కార్యక్రమం నిర్వహించారు. గణపతిపూజ, హోమాలను స్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, చిందం కృష్ణయ్య, జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూఅధ్యాత్మికత ఎంతో శక్తివంతమైందని, వ్యక్తుల మానసిక, శారీరక, సామాజిక శ్రేయస్సుకు ఎంతగానో దోహద పడుతోంది. అధ్యాత్మి కతోనే భక్తి భావం వెల్లువెత్తుతుందన్నారు. ప్రతి ఒక్కరు దైవ భక్తిని పెంపొం దించుకోవాలని, అధ్యాత్మిక జీవనం గడపడం వల్ల అపారమైన ఆరోగ్యమైన ప్రయోజనాలు సమకూరుతాయన్నారు. అయ్యప్పనామసంకీర్తనలతో ప్రాంగణం మారుమోగింది. సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్ ఆధ్వ ర్యంలో స్వాములకు భిక్ష, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అన్నదానం కృష్ణయ్యచారి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పాండురంగా చారి, రవికుమార్‌రెడ్డి, గురుస్వాములు డాక్టర్ హరికాంత్‌రెడ్డి, విష్ణుసాగర్, దేవేందర్‌రెడ్డి, సంతోష్‌చారి, స్వాములు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, రామస్వామి, లక్ష్మారెడ్డి, రమేష్, జంగయ్య, శివ, గణేష్ తదితరులు ఉన్నారు.

## అయోధ్య అక్షింతలు వితరణ



అయోధ్య అక్షింతలు వితరణ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 5 ప్రభాతవార్త:** అయోధ్యలోని శ్రీరామ మందిరంలో తీర్థ కళశాలతో పూజలు నిర్వహించి తీసుకొచ్చిన అక్షింతలను కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ 22వ వార్డులో ఆర్ఎస్ఎస్ నాయకులు కిశోర్, హిందూ సంఘ ప్రతినిధులు శ్రీరాముడి భక్తులు వితరణ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్ మాట్లాడుతూ హిందువుల 500 సంవత్సరాల కల నెరవేరబోతున్న సందర్భంగా దేశం మొత్తం హిందువులకు పండుగ వాతావరణం నెలకొందన్నారు. శ్రీరాముడి భజన కీర్తనలతో ఇంటింటికి పంచుతూ ప్రతిష్ట నిర్వహించే రోజు హిందువులంతా ఇంట్లో పూజా కార్యక్రమాలతో పాటు భక్తి కీర్తనలు ఆలకించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మొగిలి పార్వతీ, నాయకులు వివేకానంద, రాజేందర్, రవిగౌడ, నరసింహ, శివ, భాగ్యమ్మ, చింటు తదితరులు ఉన్నారు.

## నాయి బ్రహ్మణ కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, జనవరి5, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికీ సదుర్ల. బాలరాజు అనే నాయిబ్రహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి ఇటీవల అస్వస్థతకు గురై మరణించడం జరిగింది. అతను చాలా బీదవాడు అని సంఘ పెద్దలు రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్పందించిన రావుల 5000 రూపాయలు పార్టీ నాయకుడు నందిమల్ల. అశోక్ ద్వారా అందిం చారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్నరాములు, నందిమల్ల. రమేష్, సిరీవాటి. సురేష్, నాయి బ్రహ్మణ సంఘం నాయకులు అశ్విని. రమేష్, మెహన్ కుమార్, కృష్ణాయ్య, ఆంజనేయులు, చంద్రకుమార్, సంపత్, మహేందర్, రఘు, బాబు, భారత్, రామస్వామినందిమల్ల. అశోకు పాల్గొన్నారు.

## మల్లంకుంటను ట్యాంక్‌బండ్‌గా ఏర్పాటు చేస్తా

### -అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జనవరి 05 ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో మల్లం కుంటను ట్యాంక్‌బండ్‌గా ఏర్పాటు చేస్తామని నిర్వహించిన పనులను పరిశీలించారు. మల్లంకుంట చెరువును ఆధ్వాన్నంగా మార్చి పనుల పేరుతో లబ్ధి పొందారే తప్ప మల్లంకుంటలో జరిగిన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం గుడ్ మార్నింగ్ అచ్చంపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మల్లంకుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లంకుంట చెరువుకు ఇరువైపుల ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేట ప్రజలందరి సహకారంతో మల్లంకుంటను అన్ని రకాలుగా తీర్చిదిద్దడంతో పాటు సుందరవనంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. మినీ ట్యాంక్‌బండ్‌ను మరింత విస్తరింపజేసి ప్రజలకు అందుబాటులోకి సంవత్సర కాలంలో తీసుకొస్తామని, ఈ కాలనీ ప్రజలందరు సహకరించాలన్నారు. తలమానికమైన మల్లంకుంట మినీ ట్యాంక్ బండ్‌ను మరింత విస్తరింపజేసి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని, పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి కృషి చేస్తానన్నారు. మాటలు చెప్పడం కాదు.. సమస్యలను పరిష్కారం చేసి చూపిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఏఈ రమేష్, మున్సిపాలిటి అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రఘురాం, కౌన్సిలర్ గౌరి శంకర్, చందు, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, రమేష్, శేఖర్, తిరుపతయ్య, శారదమ్మ తదితరులు ఉన్నారు.



మల్లంకుంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ప్రతి నిరుపేద కుటుంబానికి ఆరు గ్యారంటీలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**మూసాపేట, జనవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఆరోగ్యానికి 6 గ్యారంటీ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మూసాపేట మండల పరిధిలోని నిజలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలో శుక్రవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలిపిన 6 పథకాల గురించి ఎవరు అధైర్య పడవద్దని ఖచ్చితంగా త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను చేకూరుస్తుందని తెలిపారు. మొదటిది ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం నెరవేర్చారు. మిగతా హామీలు కూడా తొందరలోనే నెరవేరుస్తామని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫామ్ నింపి అధికారులకు ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈ రోజుతో ఆఖరి రోజు కాబట్టి ప్రజలు ఇంకా ఎవరైనా దరఖాస్తులు ఇచ్చేవారు ఉంటే ఎలాంటి ఇబ్బంది పడకుండా మీ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఫారం నింపి ఇవ్వగలరని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా డిపో మేనేజర్ దగ్గర మాట్లాడి అవకాశముంటే ఖచ్చితంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. వెంటనే స్పందించినందుకు నిజలాపూర్ గ్రామస్తులుహర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపిడిఓ స్వరూప, ఏఓ రాజేందర్‌రెడ్డి, నిజలాపూర్, మహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామాల ఎంపిటిసి సిజి గోవర్ధన్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్యగౌడ్, రాంచందర్, మరిగట్ల నారాయణ, మదిగట్ల హరీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

## సేవల్ని గుర్తించి కార్పొరేట్ పదవీ ఇవ్వండి

### - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్

**భూత్పూర్, జనవరి 5, ప్రభాతవార్త:** గడిచిన మూడు దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్‌నే నమ్ముకని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని, కష్టకాలంలో కాంగ్రెస్‌ను వీడకుండా అధిష్ఠానం సూచించిన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేశానని భూత్పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తన సేవల్ని గుర్తించి తనకు ఏదో ఒక కార్పొరేట్ పదవీ ఇవ్వాలని గోవర్ధన్‌గౌడ్ కాంగ్రెస్ అధిష్టానంతో సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు. తాను 1989లో స్వర్గీయ మల్లు అనంతరాములు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్‌నే అంటిపెట్టుకుని ఉన్నానని తెలిపారు. మల్లురవితోను తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నానని, ఇటీవల రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో జిల్లా పరిధిలో రాహుల్‌తో పాటు పాదయాత్రలో పాల్గొన్నానని, జిల్లా నాయ కులు హాత్‌సే హాత్ జోడో పేరిట చేపట్టిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపునకు పాటుపడినట్లు గోవర్ధన్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తన లాంటి కరడుగట్టిన కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత లభిస్తుం దనే నమ్మకంతో పార్టీలో పనిచేస్తున్నానని, కాంగ్రెస్ తన సేవల్ని గుర్తి స్తుందని కొండంత ఆశతో ఉన్నానని పేర్కొన్నారు.



మాజీ సీఎం స్వర్గీయ వైఎస్సార్‌తో గోవర్ధన్‌గౌడ్





సీఎం రేవంత్‌రెడ్డి, మల్లురవితో గోవర్ధన్‌గౌడ్

**కార్పొరేట్ పదవులు ఆశిస్తున్న మరికొంత మంది ఆశావహులు :** భూత్పూర్ మండలంలో గోవర్ధన్‌గౌడ్(బీసీ)తో పాటు మరికొంత మంది ఆశావహులుకార్పొరేట్ పదవులు ఆశిస్తున్నారు. వీరిలో హరియా నాయక్ (ఎస్టీ-పోతులమడుగు), మందడి వెంకట నర్సింహ్మారెడ్డి(ఓసీ- పాత మొల్గర), సంజీవరెడ్డి(ఓసీ-పాతకప్పెట), సయ్యద్ అన్వర్‌పాష (మైనార్టీ, -మద్దిగట్ల), మాజీ మంత్రి నర్సప్ప కుమారుడు రాజు(బీసీ- అమిస్తాపూర్), నర్సింహులు(ఎస్సీ -రావులపల్లి), కొండయ్య(ఎస్సీ -హస్నాపూర్) ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటుగా మంగళివెంకట నారాయణ (బీసీ-భూత్పూర్), లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్(బీసీ-భూత్పూర్). వీరితో పాటు ఇటీవల కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులుగా ఉంటున్న లిక్కి నవీన్‌గౌడ్(భూత్పూర్), కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (మద్దిగట్ల) కార్పొరేట్ పదవులు ఆశిస్తున్నవారిలో ఉన్నారు.

## నేనున్నా అధైర్యపడొద్దు

**దివ్యాంగులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి**

**ఘనంగా లూయిస్ బ్రెయిలీ 215 జయంతి ఉత్సవాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 05 ప్రభాతవార్త :** దివ్యాంగులకు ఏ ఇబ్బంది ఉన్నా తనను సంప్రదించాలని అండగా ఉంటానని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి భరోసానిచ్చారు. జడ్చర్ల కేంద్రంలో జీనాత్ కన్వెన్షన్ ప్యాలెస్‌లో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి ఉత్సవాలకు జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. లూయిస్ బ్రెయిలీ దివ్యాంగులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలసి భోజనం చేశారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. సాదక బాధకాలు తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనను సంప్రదించాలని తెలిపారు. దివ్యాంగులందరికి అండగా ఉంటానని తెలిపారు. ప్రతిమూడు నెలలకు ఒకసారి దివ్యాంగులతో కలిసి భోజనం చేస్తానని అన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమం చిత్తశుద్ధితో నిర్వహించాలి: ఆర్డీఓ శ్రీనునాయక్



ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీనునాయక్

**వెల్దండ, జనవరి5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, ప్రజలు ధరఖాస్తులు పూర్తి చేసే క్రమంలో అధికారులు, సిబ్బంది సరి చూడాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇతర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన గ్రామ సభతో ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులను నమోదు చేసుకుంటున్న రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, సర్పంచ్ దార్లకుమార్, కార్యదర్శి లక్ష్మితో పాటు తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాటక ప్రదర్శన



అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సభ్యులతో గ్రామస్తులు

**కల్వకుర్తిరూరల్, జనవరి 05 ప్రభాతవార్త:** అంబేద్కర్ జీవితంపై స్ఫూర్తివంతంగా నిర్వహించిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. టీ. కిశోర్ సౌజన్యంతో హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రాత్రి ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంబేద్కర్ జీవిత చరిత్రను సంఘం శరణం గచ్చామి పేరుతో ప్రదర్శించారు. నాటకాన్ని ప్రదర్శించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్య కావ్యంలా నాటక ప్రదర్శన నిర్వహించారు. పలు దృశ్యాలకు ప్రేక్షకులు కన్నీంటి పర్యంతమయ్యారు. అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, నిమ్న జాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనతో పాటు దేశ సేవలను ఈ నాటకంలో ప్రదర్శించారు. అభ్యుదయ ఆర్ట్స్ అకా డమీ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటికను 400కు పైగా ప్రదర్శనలు ఇచ్చి నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామరైతు సంఘంఅధ్యక్షులు దేశం వెంకట్‌రెడ్డి, సీపీఎం జల్లా నాయకులు ఏపీ మల్లయ్య, కేవీపీఎస్ నాయకులు పరుశరాములు, వార్డు సభ్యులు గౌసుద్దీన్, భాస్కర్, గ్రామ యువకులు యూసుఫ్‌బాబా, ఆవ గణేష్, ఖాజామైనుద్దిన్, నిజామొద్దిన్, తిరుపతి, శ్రీనివాసులు, శ్రీశైలం, యాదయ్య, భీరయ్య, రాంరెడ్డి, శ్రీశైలం ఉన్నారు.

## ఎర్రవల్లిలో ప్రజాపాలన కార్యక్రమం

**ఇటిక్యాల, జనవరి 05 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అభయహస్తం పథకంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రజల నుండి గ్రామాల వారిగా దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆర్. గార్లపాడులో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని ఆర్డీఓ చంద్రకళ పరిశీలించారు. అలాగే వల్లూరు గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ అధికారి ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్ పరిశీలించారు. ఇటిక్యాల మండల కేంద్రంతో పాటు షాబాద్ గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం కొనసాగింది. శుక్రవారం ఇటిక్యాల మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం ముగిసింది. అలాగే ఎర్రవల్లి మండలంలోని బి వీరాపురం గ్రామంలో శనివారం సాగుతుండగా రేపటితో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగియనుంది. ఆర్. గార్లపాడు ప్రత్యేక అధికారిగా ఇంఛార్జి తహసిల్దార్ నందిని, వల్లూరు గ్రామంలో ఎంపిడిఓ రాఘవ, ఇటిక్యాల మండల కేంద్రంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు షాబాద్ గ్రామంలో ఎంపిఓ భాస్కర్ యాదవ్‌లు విధులు నిర్వహించారు. శుక్రవారం ప్రజాపాలనలో ఇటిక్యాలలో 631, షాబాదలో 649, గార్లపాడులో 574, వల్లూరులో 597 మొత్తం 2851 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలనలో రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు టీం సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అంగన్‌వాడి టీచర్లు, వైద్యసిబ్బంది, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.




ప్రజల నుండి అభయహస్తం దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ చంద్రకళ

### అభయహస్తం దరఖాస్తులు తప్పులు లేకుండా

## డాటా ఎంట్రీలు నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ప్రజలు ఫిలప్ చేసిన సమాచారాన్నే కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీ పథకాలు ప్రతిపేద వాడికి చేరేలా ప్రతి లబ్ధిదారుడు లబ్ధిపొందేలా రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి, చేయూత పథకాలను చివరి వ్యక్తిగా వేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ కరెక్ట్‌గా చేయనిచో ఆరు గ్యారంటీల స్కీం లబ్ధిదారులకు అందదని, దరఖాస్తు దారులు సీరియర్ నంబర్, యూనిక్ ఐడిని దరఖాస్తులు రాసి ఎక్సెల్ షీట్‌లో పొందుపరచాలని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుదారుల వివరాలు నమోదులో ఆధార్ నంబర్, పూర్తి వివరాలు కరెక్ట్‌గా ఎంట్రీ చేయాలన్నారు. 350 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు జిల్లాలో ఉన్నారని, ఒకరోజుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎన్ని దరఖాస్తులు డిజిటలైజేషన్ సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని, ఎంపిడిఓలు, ఎంపిఓలకు సూచించారు. ప్రతి ఒక్క దరఖాస్తుకు మొబైల్ ఓటిపి వస్తుందని, మాస్టర్ ట్రైనర్లచే వాట్సాప్ గ్రూప్ చేసుకుని ఏవైనా సందేహాలు ఉండే మాస్టర్ ట్రైనర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. లబ్ధిదారులు సమర్పించే దరఖాస్తులలో ఏ కాలమ్స్ ఎంచుకున్నారో ఆ కాలాన్ని కరెక్ట్‌గా ఎంట్రీ చేయాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 1.5 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డిజిటలైజేషన్ చేసిన దరఖాస్తులన్నింటిని 17 వ తేదీ తర్వాత సంబంధిత శాఖల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని అన్నారు. నిర్దేశిత గడువులోపు దరఖాస్తు వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, మాస్టర్ ట్రైనర్ రమేష్, మండల అధికారులు, డిపో శ్యాంసుందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 05 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సచ సెంటర్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారించాలని తెలిపారు.పోక్సో కింద ఎన్ని కేసులు నమోదయ్యాయని అడిగారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటి వారు కేసులు దృష్టికి వస్తే నమోదు చేయాలన్నారు. జనవరి నుండి డిసెంబర్ వరకు 101 కేసులు నమోదు కాగా రీ కౌన్సిలింగ్ 90, డిఐఆర్ 4, ప్రాసెస్‌లో ఏడు ఉన్నాయని తెలిపారు. పోలీసులు సహకరిస్తున్నారా లేదా అని అడిగారు. వారి సహకారం తీసుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఏవైనా కేసులు ఉంటే నోటీసులు ఇచ్చి కేసు ఎఫ్ఐఆర్ చేయాలన్నారు. చైల్డ్ హోమ్‌లో 60 మంది విద్యార్థులు ఉన్నారని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగారు. సచవారు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కేసులు ఉంటే ఫాలో చేయాలని ఆదేశించారు. డొమెస్టిక్ వయోలెన్స్ కేసులు ఎలా నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫైళ్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ వేణుగోపాల్, షీటీం సిబ్బంది, ఎస్పై తదితరులు పాల్గొన్నారు.



## ఆఖరి ఇంటికి సైతం లబ్ది చేకూరాల్సిందే..

### అభయహస్తం పథకాలను దరఖాస్తులు చేసుకోండి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకుంటున్న అభయ హస్తం దరఖాస్తుల నుంచి గ్రామాలలోని చిట్ట చివరి ఇంటికి సైతం లబ్ది చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని వీరాయపల్లి, అల్వాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన మండల పరిధిలోని వీరాయపల్లి, అల్వాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం మహిళల నుంచి అభయ హస్తం దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకే అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజాపాలన కార్యక్రమంతో దరఖాస్తులను స్వీకరిస్తుందని గ్రామంలోని ప్రతి ఒక్కరు అవసరమైన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నాయకులు దోచుకున్నారే తప్ప నిరుపేదలకు ఎలాంటి ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చలేదని కేవలం మాటలతోనే అభివృద్ధి మంత్రం జపించారు తప్ప ఎవరికీ న్యాయం చేకూర్చలేదని ఆయన అన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీరాయపల్లి సర్పంచ్ భాగ్యమ్మ పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, సర్పంచులు రాధాకృష్ణ, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి, అల్వాల గ్రామ సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి ఎంపీటీసీ భార్గవి రాజశేఖర్ శెట్టి, తహసిల్దార్ కిషన్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్, గ్రామన్న, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్య, వైద్యానికి ప్రాధాన్యత

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ - పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**అచ్చంపేట, జనవరి 05 ప్రభాతవార్త:** ప్రజలందరికి విద్య, వైద్యాన్ని అందు బాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించి అందు బాటులో ఉంటామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట డివిజన్ పరిధిలోని పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని, తాగునీటి వసతి కల్పించడంతో పాటు ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్‌గౌడ్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిచ్యనాయక్, మల్లిఖార్జున్, లాల్‌సింగ్, పాపిశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్, పురుషోత్తం, మంతటి శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, జిల్లా బాధ్యులు జహంగీర్, అజ్మతుల్లా, అర్జున్ గౌడ్, అచ్చంపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూర్ణస్వామి, బల్మూర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీనివాస్, లింగాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రాజు, గోపాల్, అమ్రాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుకారం, తులసీరాం, ఉప్పునుంతుల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సింహ్మారెడ్డి అమీర్‌పాష, పదర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్, నిరంజన్ తదితరులు ఉన్నారు.



### జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

## రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన సన్మానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 05 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, జిల్లా రైసు మిల్లు సంఘం కోశాధికారి, కొల్లాపూర్ రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు ఆకుతోట నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావునుఆయన నివాసంలోమర్యాద పూర్వకంగాశుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో కొల్లాపూర్ రైస్ మిల్లర్లసంఘం సభ్యులుసాయిరాజ్, వజ్రలింగం, శేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు ఉన్నారు. **ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీకి ఘన సన్మానం:** నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, మాజీ జిల్లా అధ్యక్షులు హాకీం రాజేష్, జిల్లాలోని పలు రైస్ మిల్లర్లు శుక్రవారం ఉదయం ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో సభ్యులు పాపిశెట్టి శ్రీనివాస్, గోపిరెడ్డి రాంరెడ్డి, కంది ప్రవీణ్, గందం బుచ్చి లింగం, గోవిందు కృష్ణయ్య, పోలరాజు, ఎడ్లనరేష్, తిరుపతయ్య, పోలవిజయ్, దుగ్గి వెంకటేష్, మహేష్, దేవేందర్ ఉన్నారు.



మంత్రి జూపల్లి కృష్ణారావును, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# దరఖాస్తులన్ని ఆన్‌లైన్ చేయాలి

**●డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ●మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశం**



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్, హాజరైన డాటా ఎంట్రీ ఆపరేటర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 05 ప్రభాతవార్త:** ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తులు డేటాఎంట్రీ కోసం నియమించబడిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గ్యారంటీ పథకాల కోసం తీసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంజరుగుతుందని తెలిపారు. దర ఖాస్తులను పూర్తి జాగ్రత్తగా, ఎలాంటి తప్పులు లేకుండా డేటా నమోదు చేయాల్సిన బాధ్యత డేటా ఎంట్రీ ఆపరేటర్లపై ఉందని అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం తరపున అవసరమైన కంప్యూటర్లు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. డేటాను నమోదు చేసే విషయంలో ఆపరేటర్లకు సహాయకులను నియమిస్తామని, ముఖ్యంగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా కౌంటర్ల ఇంచార్జిలు ఎవరో ఒకరు డేటాను నమోదు చేసేందుకు సహకరిస్తారని తెలిపారు. దరఖాస్తులను పూర్తి పారదర్శకంగా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లపైనే ఎక్కువ బాధ్యత ఉంటుందని చెప్పారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని డేటా ఎంటర్ చేసేందుకు46 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో బృందానికి ఒక్కో లాగిన్ ఇవ్వడం జరుగుతుందని, శుక్రవారం నుండే ఒక్కో డేటా ఎంట్రీ ఆపరేటర్ కనీసం5 దరఖాస్తుల డేటా ఎంటర్ చేయాలని, దానివల్ల డేట ఎంట్రీలో ఏవైనా సమ స్యలుంటే పరిష్కరించుకునేందుకుఅవకాశం ఉంటుందనిఅన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని, అలాగే దరఖాస్తు ఫారాలు ఎట్టి పరిస్థితుల్లో బయటికి వెళ్లకూడదని, సంబంధిత కార్యాలయంలోనే డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు సమర్పించిన అన్ని దరఖాస్తులు డేటా ఇంటర్ చేయడం జరుగుతుందని ఈసందర్భంగా ఆయనపునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపుకలెక్టర్ ఎస్. మోహన్‌రావు, ఆర్డీఓ అనిల్‌కుమార్, ఈ జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ ఉన్నారు.

# మున్సిపాల్టీలో పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 5 ప్రభాతవార్త :** జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎర్రగుట్ట వద్ద గల సచ సెంటర్ వరకు ప్రధాన రహదారిపై తెల్ల రంగు లైన్లు వేయించాలన్నారు. అలాగే అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు రోడ్డుపై గుంతలు లేకుండా ప్యాచ్ వర్కు చేయించాలని ఇంజనీర్‌ను ఆదేశించారు. ముఖ్యంగా పాత బస్టాండ్ వద్ద ఆసుపత్రికి వెళ్లేదారిలో గుంతలు ఉండకూడదన్నారు. పట్టణంలో ఉన్న డివైడర్లకు సైతం రంగులు వేయించాలన్నారు. బిసి కాలనీపార్కును వైకుంఠధామాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణంలోని బస్టాప్‌లను శుభ్రపరచాలని, ప్రధాన రహదారులపై దుమ్ములేకుండా శుభ్రం చేయించాలన్నారు. పట్టణంలోని మురుగు కాలువలన్ని శుభ్రంచేయించి, పిచ్చి మొక్కలను తొలగింపచేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్, ఐడిఎస్‌టి దుకాణ సముదాయంలో ఖాళీగా ఉన్న దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్ ఇచ్చి ఈనెల 30లోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని కమిషనర్ సునితను కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు మున్సిపాలిటీ ఆదాయ వ్యయాల వివరాల జాబితాను ఆయన పరిశీలించారు. కాంట్రాక్టర్ల ఈఎండిలను ఎందుకు చెల్లించడం లేదని కమిషనర్‌ను ప్రశ్నించారు. కోస్గి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. కోస్గిలో పనులను పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ప్రజారోగ్యశాఖ అధికారి, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**●మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ●బిసి హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ**



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 05 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కాని, కళాశాలల్లో కాని చదువుతూ హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు కనీస అవసరాలు కూడ లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రలో శుక్రవారం సాయంత్రం బిసి బాల బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. అభివృద్ధి చేసామని జబ్బలు చరుచుకునే నాయకులకు గత పది సంవత్సరాలుగా విద్యార్థుల దీనావస్థ కనిపించలేదా అని ఆయన మండిపడ్డారు. విద్యపైనఇంత నిర్లక్ష్యం చేయడం దారుణమని ఆయన అన్నారు. విద్యార్థులకు కనీస అవసరాలు తీర్చకుండా ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. బిసి సంక్షేమ హాస్టళ్లలో గత రెండేళ్లుగా బిసి బాలుర హాస్టల్‌క రావాల్సిన రెంట్ కూడా ప్రభుత్వం చెల్లించలేదు అంటే గత ప్రభుత్వ విధానాలు, వ్యవస్థ ఏ విధంగా నాశనం అయిందో అర్థమవుతుందని చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం సొంత భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతుందని ఆయన హామీ ఇచ్చారు. మంచి వసతులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో హాస్టల్ భవనాలు నిర్మించి ఇస్తామని ఆయన చెప్పారు. అనంతరం బాలబాలికల హాస్టల్ విద్యార్థులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్పోక్స్ పర్సన్, అధికారిక ప్రతినిధి, హర్షవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రియదర్శిని, నందూరి శ్రీనివాస్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురిని బలిగొన్న అతివేగం..!



దవాఖానలో పరామర్శిస్తున్న కలెక్టర్ రవినాయక్



డీసీఎంకు నిప్పుపెట్టిన ఆందోళనకారులు

**మొదటిపేజీ తరువాయి భాగం..**

పొందుతూ మృతిచెందారని, భద్రును హైదరాబాద్ తరలించామని సూపరింటెండెంట్ డా జీవన్ తెలిపారు. మౌనిక పరిస్థితి కూడా సీరియస్‌గా ఉందని వెల్లడించారు.

**మెరుగైన చికిత్స అందించాలి..: కలెక్టర్ రవినాయక్**

బాలానగర్ ఘటనలో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. ఈ ఘటనలో క్షతగాత్రలను మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతు ఇద్దరు మృతిచెందగా మరొకరి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. ఈమేరకు కలెక్టర్ దవాఖానకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. ఘటనపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట ర్డీవో అనిల్‌కుమార్, వైద్యారోగ్య శాఖ అధికారి కృష్ణ, 108 అంబులెన్ ఇన్‌చార్జి కేరవి, దవాఖాన సూపరింటిండెంట్ జీవన్ ఉన్నారు.

**ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం..: ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

బాలానగర్ ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద రెడ్డి భరోసానిచ్చారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు, అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



చెల్లాచెదురుగా పడ్డ మృతదేహాలు



బాలానగర్ చౌరాస్తాలో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

# ఒకేషనల్ కళాశాల భవనాన్ని పూర్తిచేస్తా

**● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 05 ప్రభాతవార్త :** అవసరమైన విధంగా అన్ని సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో సన్మాన కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూద్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల భవనాన్ని పూర్తి చేస్తామని, త్వరలోనే ఒకేషనల్ కోర్సులలో ఇంకా కొత్తగా కోర్సులను కలిపి తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా అద్భుతమైన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసి, నాణ్యమైన విద్యనభ్యసించే అవకాశం మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. కళాశాలలో తాగునీటి ఎద్దడి ఉందని, బెంచీలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. బిసి సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు భోజనం బాగుండదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా ఒకటి రెండు రోజుల్లో హాస్టల్‌కు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్‌కు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కళాశాలల్లోని తరగతి గదులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మదుసూదన్‌రెడ్డితో కలిసి పరీక్షించారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, డిఐఈఓ వెంకటేశ్వర్లు, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. గోపాల్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, లెక్చరర్స్ నర్సింహారెడ్డి, నందూరి శ్రీనివాస్, హర్షవర్ధన్‌రెడ్డి సిరాజ్‌ఖాద్రి, రాజేందర్‌రెడ్డి, శేఖర్‌నాయక్, లక్ష్మణ్‌యాదవ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కెరీర్ గైడెన్స్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి5 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సెట్విన్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు అందిస్తుంది. ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ వారితో కలిసి మహబూబ్‌నగర్ గవర్నమెంట్ జూనియర్ బాలుర కళాశాలలో శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాలో నమోదై ఉన్న కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ ఎన్. చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ గురించి మాట్లాడారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఎం. భగవంతచారి పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగించుకుని మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ యు. నాగేశ్వర్‌రావు, ప్రాజెక్టు లీడ్స్ సాదిక్, జి.సూరిబాబు పాల్గొని మొత్తం 220 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

**చిన్నచింతకుంట, జనవరి 05 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డిని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు స్కావెంజర్ల నియామకం అత్యవసరమని అదేవిధంగా చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అంతకు ముందు తపస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వీరి వెంట జిల్లా బాధ్యులు జగదీశ్వర్‌రెడ్డి, తపస్ మండలఅధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, రవికుమార్, నాయకులులక్ష్మికాంత్, దేవేందర్‌రెడ్డి, కళ్యాణి, సంధ్య, రాజునాయక్, రవీంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎంపిడిఓలు

**గద్వాల ప్రతినిధి, జనవరి 05 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్‌గా బిఎం సంతోష్ గురువారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లోనూతన జిల్లాకలెక్టర్ బిఎంసంతోష్‌ను మర్యాదపూర్వకంగా జిల్లాలోని ఎంపిడిఓలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎర్ర వల్లి మండలఇంఛార్జి తహసిల్దార్ నందినిఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, నరేష్‌లు కూడానూతనకలెక్టర్‌బిఎంసంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల, జనవరి 05 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్‌గా బిఎం సంతోష్ గురువారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి సర్పంచ్ రవి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెడికల్ మద్దిలేటి యాదవ్, ఎర్రవల్లి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పోతురాజు సోమనాద్రి, సర్పంచ్ ఈదన్న, రాజు, భాస్కర్‌రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలెక్టర్‌ను కలిసి పూలబొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు..

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 05 ప్రభాతవార్త:** స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1,45,618 మంది ప్రజాపాలన దరఖాస్తులను వెబ్‌సైట్‌లో చేసేందుకు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 382 మంది ఆపరేటర్లు ఉన్నారని ప్రతిరోజు షిఫ్టులలో డాటాఎంట్రీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని ఒక్క టీం ప్రతిరోజు 60 దరఖాస్తులు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులన్నింటిని ఈనెల 12 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఆధార్, రేషన్‌కార్డు సెల్ నంబర్లను పూర్తి జాగ్రత్తతో తప్పులులేకుండా నమోదు చేయాలనిఅన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు ఒక్కటి కూడా గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. దరఖాస్తు నమోదు చేసిన తర్వాత వచ్చే యూనియక్ నంబర్‌ను రెడ్ పెన్నుతో దరఖాస్తుపై భాగంలో రాసి పై దరఖాస్తు చివరి భాగంలో ఎంట్రీ చేసిన ఆపరేటర్ పేరు సంతకం చేయాలని సూచించారు. ఈ రోజు మధ్యాహ్నాం నుండి పనులు ప్రారంభించాలని అన్ని సెంటర్లలో అవసరమైన స్పీడ్‌గా పనులు పూర్తి చేసేందుకు ఇంటర్నెట్ సదుపాయంతో పాటు నిరంతర విద్యుత్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పనులన్నింటిని నాణ్యతతో వేగవంతంగా గడువులుగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డాటా ఆధారంగానే లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం డాటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లా అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.